ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.02.06.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈరోజు ఐదుగురు సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులతో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు.

2. CBSE జవాబు పత్రాల పునర్మూల్యాంకన పోర్టల్‌ను - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ - ఈరోజు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

3. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా - రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. కర్ణాటక, కేరళ, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురిస్తాయని - భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------------

**REV.SC JUDGES OATH**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈరోజు సుప్రీంకోర్టుకు చెందిన ఐదుగురు నూతన న్యాయమూర్తులతో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు వీరి నియామకాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో.. జస్టిస్ శీల్ నాగు, జస్టిస్ శ్రీచంద్రశేఖర్, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జస్టిస్ అరుణ్ పల్లిలతో పాటు సీనియర్ అడ్వొకేట్ వి. మోహన - సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాలలో కొలీజియం చేసిన సిఫార్సుల మేరకు, నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, సీనియర్ అడ్వొకేట్ మోహనకు - సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

**NSD**

---------------------------------

**REV. CBSE-PORTAL LIVE**

CBSE జవాబు పత్రాల స్కాన్ చేసిన కాపీలలోని సమస్యల వెరిఫికేషన్, సమాధానాల పునర్మూల్యాంకనం కోసం ఉద్దేశించిన పోర్టల్‌ను ఈరోజు నుండి అందుబాటులోకి తెచ్చినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఈ పోర్టల్ ఈనెల 6వ తేదీ వరకు తెరిచి ఉంటుంది. మూల్యాంకనం చేసిన తమ జవాబు పత్రాల స్కాన్ చేసిన కాపీని పొందిన విద్యార్థులు మాత్రమే ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చని CBSE ఒక ప్రకటనలో తెలిపింది. భద్రతా కారణాల దృష్ట్యా ఆధార్ వెరిఫికేషన్‌ను చేర్చినట్లు బోర్డు పేర్కొంది. ఆధార్ లేని పిల్లల కోసం, వారి తల్లిదండ్రులు, బంధువులు లేదా సంరక్షకుల ఆధార్ వివరాలను ఉపయోగించవచ్చు.

స్కాన్ చేసిన కాపీలలో గుర్తించిన సమస్యల వెరిఫికేషన్ కోసం విద్యార్థులు జవాబు పత్రానికి 100 రూపాయలు చొప్పున, అలాగే పునర్మూల్యాంకనం కోసం ప్రశ్నకు 25 రూపాయల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

**NSD**

-----------------------------

**MANOHAR LAL-BRICS URBANISATION**

ఈ నెల 11వ తేదీ నుండి న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరగనున్న '13వ బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రజల కోసం నగరాలు సమగ్ర, పట్టణ భవిష్యత్తు కోసం బ్రిక్స్

సహకారం అనే ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తారు.. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నగరాల ప్రణాళిక, పాలన, అభివృద్ధిలో ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తుందని అన్నారు.

**NSD**

------------------------------

**PM - MYANMAR PREZ TALKS**

భారత భద్రతా ప్రయోజనాలకు వ్యతిరేకంగా మయన్మార్ భూభాగాన్ని ఉపయోగించుకోవడానికి అనుమతించబోమని ఆ దేశ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ - హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో నిన్న న్యూఢిల్లీలో సమావేశమైన యు మిన్ ఆంగ్ - వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడానికి విస్తృత స్థాయి చర్చలు జరిపారు. చర్చల అనంతరం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి మీడియాతో మాట్లాడుతూ.. మయన్మార్ సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతకు భారత్ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారని పేర్కొన్నారు.

**S/B-VIKRAM MISRI**

మయన్మార్ అధ్యక్షుడితో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్ కు వచ్చింది. యు మిన్ ఆంగ్ ఈరోజు ముంబైని సందర్శిస్తారు. అక్కడ వ్యాపార, పారిశ్రామిక ప్రముఖులతో పరస్పర చర్చలు జరుపుతారు.

**NSD**

------------------------------

**INDO-US TRADE TALKS**

భారత్, అమెరికా దేశాలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశకు సంబంధించిన ప్రధాన అంశాలను ఖరారు చేశాయని, ప్రస్తుతం కొన్ని చిన్నపాటి అంశాలపై మాత్రమే చర్చలు కేంద్రీకృతమై ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం మొదటి దశను ఖరారు చేయడంపై చర్చలు జరిపేందుకు అమెరికా బృందం న్యూఢిల్లీకి చేరుకుందని ఆయన చెప్పారు. ఈ చర్చలు ఈరోజు నుండి రేండు రోజుల పాటు న్యూఢిల్లీలో జరగుతాయి.

**NSD**

**------------------------------**

**ఆవిర్భావ దినోత్సవం**

ఈ రోజు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన సుదీర్ఘ పోరాటాలను, అమరుల త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. .. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వే గా నిలబెట్టాలన్నది తమ స్వప్నమన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ - 2047 డాక్యుమెంట్ - మార్గాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని అన్నారు.

**బైట్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**DESK**

----------------------------

**PREZ - VP- PM TELANGANA**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సమృద్ధమయిన సాంస్కృతిక వారసత్వాన్ని, కష్టపడే తత్వం ఉన్న ప్రజలను కలిగి ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు నిరంతర పురోగతి, శ్రేయస్సులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్... తెలంగాణ ప్రజల సృజనాత్మకత, ఆవిష్కరణలు, కష్టపడే తత్వం, పట్టుదల ద్వారా దేశ ప్రగతికి గణనీయమైన సహకారాన్ని అందించిందని కొనియాడారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.... ప్రజల ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తికి ప్రతీకలుగా నిలిచే గొప్ప చరిత్ర, అద్భుతమైన సంస్కృతి ఈ రాష్ట్ర సొంతమని కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలు, సంతోషం, విజయాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

**NSD**

**-----------------------------**

**JAISHANKAR - SOUTH AFRICA**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో దక్షిణాఫ్రికా ఉపరాష్ట్రపతి పాల్ మాషాటిలేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తాము వాణిజ్యం, పెట్టుబడులు, MSMEలు డిజిటల్, మౌలిక సదుపాయాల రంగాలలో ఉన్న అవకాశాల గురించి చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి పాల్ మాషాటిలే చూపిన నిబద్ధతను డాక్టర్ జైశంకర్ అభినందించారు. అంతర్జాతీయ వేదికలపై భారత్, దక్షిణాఫ్రికా కలిసికట్టుగా పనిచేయాలని అంగీకరించినట్లు కూడా జైశంకర్ తెలిపారు.

**NSD**

**-----------------------------**

**IMD-WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తుఫాను వచ్చే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

కొంకణ్, గోవా, లక్షద్వీప్, మహారాష్ట్ర, రాయలసీమ, సౌరాష్ట్ర, కచ్, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, హిమాచల్ ప్రదేశ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే రేపటి వరకు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కోస్తా ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఉక్కపోతతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని IMD తెలియజేసింది.

**NSD**

**-----------------------------**

**SHUKLA MP-I 02.06.2026**

**PM - MYANMAR PREZ TALKS**

Myanmar President U Min Aung Hlaing has assured Prime Minister Narendra Modi that Myanmarese territory will not be allowed to be used against India's security interests. The two leaders held wide-ranging talks to boost bilateral ties in trade, defence, energy, and connectivity in New Delhi yesterday. Mr Aung Hlaing is on a five-day visit to India. Briefing media after the talks, Foreign Secretary Vikram Misri said, President of Myanmar reiterated the assurance that Myanmar's territory will not be permitted to be used against India's security interests. Mr Misri said, Prime Minister Modi reaffirmed India's support for the sovereignty and territorial integrity of Myanmar and both sides underscored the importance of

preventing the misuse of sovereign territory for activities "inimical" to their security interests. Foreign Secretary said, the issue of certain militant groups operating in Northeast from Myanmar side was raised by PM Modi. Mr Misri said, the talks between the two sides focused on the entire gamut of bilateral issues that included trade and economic ties, defence and security related issues, border management, development assistance as well as the regional situation. Both sides expressed interest in forging closer cooperation, particularly in areas of trade and investment, health, education, energy, and critical technologies like artificial intelligence. Mr Misri said, Myanmar President's visit has once again reaffirmed the shared commitment of both sides to deepen their long-standing partnership and to work together for mutual benefit, growth and prosperity in the region. Myanmar is one of India's strategic neighbours and it shares a 1,640-kilometer-long border with a number of northeastern states including Nagaland and Manipur.

National Security Advisor Ajit Doval met Mr Aung Hlaing and discussed key issues relating to bilateral ties.

The Myanmarese leader is accompanied by a high-level delegation comprising several cabinet ministers, senior officials and business leaders. The Myanmarese president will travel to Mumbai today for business and industry interactions and site visits.

**PTI/PIB/CB/0654**

**SHUKLA DP-I 02-06-2026**

**REV. PREZ TELANGANA**

**President Droupadi Murmu extended greetings to the people of Telangana on the occasion of Statehood Day.** In a social media post, the President said that Telangana is blessed with a rich cultural heritage and hardworking people. She said that the State has made significant strides in innovation and development over the years. The President also wished for the continued progress and prosperity of the people of Telangana.

**AKSHIT/0830**

**TAPAN DP-I 02.06.2026**

**VP-TELANGANA**

Vice President of CP Radhakrishnan today extended greetings to the people of Telangana on the occasion of Statehood Day. In a social media post, Mr Radakrishnan said that the state is blessed with a rich cultural heritage and vibrant traditions. He said that Telangana has contributed significantly to the nation's progress through the creativity, innovation, hard work, and resilience of its people. The Vice President expressed hope that this occasion inspires all to work together for the well-being of the State and the realisation of a Viksit Bharat.

**AKSHIT/1020 HRS**

**SHUKLA DP-I 02-06-2026**

**REV. PM-TELANGANA**

Prime Minister Narendra Modi conveyed his greetings to the people of Telangana on the occasion of Telangana **State's** Formation Day. In a social media post, the Prime Minister said that the people of Telangana are renowned for their creativity and business acumen. He said, the state boasts a great history and a glorious culture that stand as symbols of courage, determination, and the spirit of struggle. Mr Modi reaffirmed the Central Government's commitment to providing full cooperation to the development movement of Telangana in the direction of realizing dream of a Developed India. He prayed for good health, happiness, and success for the people of Telangana.

**AKSHIT/0921 HRS**

**SHUKLA MP-I 02-06-2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Interior Karnataka, Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal today. IMD said that Coastal Andhra Pradesh, Gujarat, Odisha, Rajasthan and West Madhya Pradesh can experience thundersquall with wind speed reaching 50 to 60 kmph. The Met Department predicted thunderstorms accompanied by lightning and gusty winds over Haryana, Chandigarh, Delhi, Uttarakhand, West Uttar Pradesh, Chhattisgarh, Jharkhand, Sub-Himalayan West Bengal and Sikkim for today. Similar conditions are likely to prevail over Konkan and Goa, Lakshadweep, Maharashtra, Rayalaseema, Saurashtra and Kutch, Telangana and Andaman and Nicobar Islands and Himachal Pradesh. The IMD has also predicted hot and humid weather conditions over Arunachal

Pradesh, Assam, Meghalaya, Coastal Andhra Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha and Sub-Himalayan West Bengal and Sikkim till tomorrow.

**AKSHIT/0733**

**TAPAN DP-I 02.06.2026**

**JAISHANKAR - SOUTH AFRICA**

External Affairs Minister Dr. S. Jaishankar today met Deputy President of South Africa Paul Mashatile in New Delhi. In a social media post, Dr Jaishankar stated that during the meeting, they discussed opportunities in trade, investments, MSMEs, digital and infrastructure domains. Dr. Jaishankar appreciated his strong commitment to deepening the longstanding partnership between the two countries. He said they also agreed that India and South Africa must work closely in international forums.

**<><>DIPENDRA/1108**

**TAPAN DP-I 02.06.2026**

**REV. CBSE-PORTAL LIVE**

**The Central Board of Secondary Education (CBSE) has announced that the portal for Verification of issues in the supplied scanned copy of answer books and for Re-evaluation of answers has been made live from today.**

**The portal will remain open till 6th June. In a statement, The CBSE said the facility can only be availed by the students who have obtained scanned copy of their evaluated answer books. The board stated that Aadhaar verification has been included for security reasons. For children who do not have Aadhaar, the parent's, relative's or guardian's Aadhaar details can be used.**

**According to CBSE, Students have to pay 100 rupees per answer book for Verification of Issues observed in supplied scanned copies whereas 25 rupees per question for Re-evaluation. The fee can be paid only through online modes such as UPI, Credit Card, Debit Card or Net Banking. CBSE has advised students to watch the tutorial video carefully for step-by-step instructions on how to apply for Verification of Marks and re-evaluation.**

**<><>AMAN/1039 HRS**

**TAPAN DP-I 02.06.2026**

**REV.SC JUDGES OATH**

Chief Justice of India Surya Kant has administered the oath of office to five new judges of the Supreme Court today. Justices Sheel Nagu, Shree Chandrashekhar, Sanjeev Sachdeva and Arun Palli, along with senior advocate V. Mohana, took oath as judges of the apex court after the Centre cleared their appointments on the recommendation of the Supreme Court Collegium.

Acting on the Collegium's recommendations made in its meetings held on May 22 and May 27, the Union government yesterday approved the elevation of the four High Court Chief Justices and senior advocate Mohana to the Supreme Court .

In a post on the social media, Union Minister for Law and Justice Arjun Ram Meghwal had announced that the President, after consultation with the Chief Justice of India, had appointed Justices Sheel Nagu, Shree Chandrashekhar, Sanjeev Sachdeva and Arun Palli, along with senior advocate V. Mohana, as judges of the apex court.

The oath ceremony comes weeks after President Droupadi Murmu promulgated the Supreme Court (Number of Judges) Amendment Ordinance, 2026, increasing the sanctioned strength of judges in the apex court from **34** to 38, including the Chief Justice of India.

**VISHAL/IANS/1127 HRS**

**SHUKLA MP-I 02.06.2026**

**INDO-US TRADE TALKS**

Commerce and Industry Minister Piyush Goyal has said India and the US have finalised most elements of the first phase of the bilateral trade agreement, and negotiations are now focused on a few minor issues,

“commas and full stops”. He said that the US team is in New Delhi to hold talks on finalising the first phase of Bilateral Trade Agreement (BTA). The talks will take place in in New Delhi from June 2-4. India's chief negotiator is Darpan Jain, Additional Secretary in the Department of Commerce, while the US team is led by its chief negotiator Brendan Lynch.

On February 3, both sides announced the framework for the first phase of the BTA.

The two sides are proposed to finalise the details of the interim agreement and take forward the negotiations under the broader BTA on multiple areas, such as market access, non-tariff measures, customs and trade facilitation and investment promotion.

India and the US issued a joint statement on February 7 finalising the framework of the first phase of the BTA, also referred to as an interim trade agreement. Both sides will now have to finalise the legal text for the deal. The framework reaffirmed the countries’ commitment to the broader India-US BTA negotiations. The US was the second-largest trading partner of India in 2025-26.

**PTI/0552**